06ATP06_06ATP06.qxd 06-11-2025 PM 11:57 Page 1



## కనకదాసు సర్కిల్లో హైమస్ లైట్ల స్విచ్ ఆన్ చేసి వెలిగించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు


హైమస్ లైట్ల వద్ద ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం అక్టోబర్ 6 ప్రభాత వార్త

కళ్యాణదుర్గం పట్టణం రూపు రేకలు మార్చి అభివృద్ధికి మారుపేరుగా నిలపాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఏమిలీనేని సురేంద్ర బాబు పట్టణంలో ప్రధాన కూడళ్ళలో వెలుగులతో దేదీప్యమానంగా కన్పించేలా ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం రాత్రి కనకదాసు సర్కిల్లో ఏర్పాటు చేసిన హైమస్ లైట్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్థానిక నాయకులతో కలసి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. దీంతో కనకదాసు సర్కిల్లో నూతన వెలుగులు సంతరించుకున్నాయి.

## జిల్లాపరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీ


పాఠశాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం నవంబర్ 6 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని ఎరడి కేర గ్రామమునందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను మండల విద్యాధికారి కృష్ణ నాయక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పాఠశాల యందు విద్యార్థులకు నాణ్యమయినభోజనం అందించాలని సూచిస్తూ 10 తరగతి విద్యార్థుల యొక్క విద్య ప్రావీణ్యతను పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులకు సూచిస్తూ 10 వతరగతి విద్యార్థుల యొక్క ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తెలియ చేశారు.

## బేటి బచావో ..బేటి పడావోపై అవగాహన


కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

కంబదూరు, నవంబర్ 6, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని ములకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ అధికారులు గురువారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పై విద్యార్థిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బాలిక విద్యను ప్రోత్సహించడంతో పాటు లింగ వివక్షను రూపుమాపేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బేటి బచావో బేటి పడావో కార్యక్రమం బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, పాఠశాల ఉపాధ్యాయులు జయలక్ష్మి, కళ్యాణి, అంగన్వాడి కార్యకర్తలు తిమ్మక్క, చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీదేవి విగ్రహ ప్రతిష్ట


గజ గౌరీ దేవిని ప్రతిష్ఠించిన ప్రజలు

కనేకల్లు నవంబర్ 06 ప్రభాతవార్త

కనేకల్లు మండల కేంద్రంలోని బీరప్ప గుడి వద్ద గౌరీ దేవి విగ్రహ ప్రతిష్ట గురువారం ఆ కాలనీ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గజ గౌరీ ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయమే వేదవతి హగరి నుండి గంగాజలాన్ని తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీకి చెందిన మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఇంచార్జ్ మేజర్ పంచాయతీ సెక్రటరీగా ఈవోపీఆర్డి చంద్రమోళి


చంద్రమోళి

కనేకల్ నవంబర్ 06 ప్రభాతవార్త

కనేకల్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ, పంచాయతీ సెక్రటరీగా ఈవోపీఆర్డి చంద్రమోళి ఇంచార్జ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మేజర్ పంచాయతీ సెక్రటరీగా పనిచేసిన ఎం. ప్రసాద్ పదోన్నతి పొంది సత్యసాయి జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రమోళికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన ఇంచార్జ్ పంచాయతీ సెక్రటరీ చంద్రమోళి మాట్లాడుతూ,"గ్రామ అభివృద్ధి కోసం నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, పంచాయతీ కార్యకలాపాలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తాను" అని పేర్కొన్నారు. గ్రామస్థులు, సిబ్బంది చంద్రమోళి బాధ్యతలు స్వీకరించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన ఆధ్వర్యంలో పంచాయతీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

## ఎంపీడిఓ పై దాడి చేసిన మాజీ ఎంపీపీ భర్తపై చట్ట పరమైన చర్యలుతీసుకోవాలి

అనంతపురం రూరల్, నవంబర్ 06 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా లో జరిగిన రోళ్ల మండల్ పరిషత్ అభివృద్ధి అధికారి అయినా నాగేశ్వర శాస్త్రి పైన జరిగిన దాడినితీవ్రంగాఖండిస్తున్నాము, అదే విధంగా దాడి చేసిన రోళ్ల మండలం, మాజీ మండల అధ్యక్షులు విజయ రంగే గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ వారుని కోరుతున్నాము, ప్రభుత్వ అధికారుల పైన జరిగిన దాడు లను ఆంధ్రప్రదేశ్ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము, భవిష్యత్ లో ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరు స్వేచ్ఛ యుత వాతావరణం లో పనిచేయుటకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. గురువారం జరిగిన దాడి సంఘటన విషయం పైన తీవ్రంగాఖండిస్తున్నాము. రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, జిల్లా సభ్యులు సురేష్, శ్రీనాథ్, సాయి నాథ్, నారాయణ స్వామి, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు పూలకుంట విద్యార్థులు


రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులుతో ఉపాధ్యాయులు

గుమ్మఘట్ట నవంబర్ 06 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో నాలుగవ తేదీ నిర్వహించిన జిల్లా స్థాయి నెట్బాల్ క్రీడా పోటీలలో గుమ్మఘట్ట మండలం పూలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు అందులో 14 సంవత్సరాల బాల బాలికల విభాగంలో బి కే సునీత 9వ తరగతి వడ్డే కార్తీక్ 9వ తరగతి ధనంజయ 9వ తరగతి మరియు 17 సంవత్సరాల బాలుర విభాగంలో బి జె మునీశ్వర్ 9వ తరగతి మరియు 19 సంవత్సరాల బాల బాలికల విభాగంలో కల్పన 9వ తరగతి హరికృష్ణ 9వ తరగతి 6 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు మీరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి మరియు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొంటారు పూలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పేరెంట్స్ కమిటీ చైర్మన్ నాగరాజు మరియు టిడిపి నాయకులు చెన్నప్ప విద్యార్థులను మరియు వారిని స్థాయికి ఎదిగేందుకు కృషిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజనేయులు కి అభినందనలు తెలియజేశారు మరియు ఇంకా ప్రతిభ కథపరచి జాతీయ స్థాయిలో కూడా రాణించి మా పాఠశాలకు మా గ్రామానికి మంచి పేరు తీసుకొస్తారని అభినందించారు

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం


బాలికలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి సిబ్బంది

రాయదుర్గం రూరల్ నవంబర్ 6 ప్రభాతవార్త

రాయదుర్గం మండల పరిధిలోని డి కొండాపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధ్యాపకులు వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు కలసి గురువారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు చదువులో బాగా రాణించాలని రేపటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని తల్లిదండ్రులు బాలికల చదువుపై ఆసక్తి చూపాలని బాల్య వివాహాలపై మీరు ఇంట్లో తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా చెప్పాలని బాలికలను ఉద్దేశించి తెలియజేశారు. ఆడపిల్లలకు పెళ్లి వయసు వచ్చేంతవరకు పెళ్లి జరపరాలని ప్రతి కుటుంబంలో ఆడపిల్లల సంఖ్య పెరగాలని కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో అనే నినాదం తీసుకొచ్చిందని ఈ విషయాలపై అందరూ శ్రద్ధ వహించాలని అలాగే అంగన్వాడి కేంద్రాల్లో కిషోర్ బాలికల ఎదుగుదలపై సూచిస్తున్న సలహాలు సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హెల్త్ వర్కర్లు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలుకు వద్రవన్నూరు విద్యార్థులు


రాష్ట్రస్థాయి ఎంపికైన విద్యార్థులుతో ఉపాధ్యాయులు

రాయదుర్గం రూరల్ నవంబర్ 06 ప్రభాత వార్త

అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ వారి ఆధ్వర్యంలో నాలుగవ తేదీ నిర్వహించిన జిల్లా స్థాయి నెట్బాల్ క్రీడా పోటీలలో రాయదుర్గం మండల పరిధిలోని వద్రవన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు అందులో 14 సంవత్సరాల బాల బాలికల విభాగంలో డి మోక్షిత్ 8వ తరగతి బి హర్షిత 8వ తరగతి మరియు 17 సంవత్సరాల బాల బాలికల విభాగంలో కె కార్తీక్ 8వ తరగతి మరియు పి సరిత 10 వ తరగతి బాల బాలికల 4 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. వీరు ఈనెల విజయవాడ మరియు వెస్ట్ గోదావరి మరియు ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి69 వ రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పాల్గొంటారు. మొదటిసారి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న వద్రవన్నూరు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం జగన్నాథం మరియు పిడి పసుపులేటి రామాంజనేయులు పి ఈ టి రమేష్ ఇతర ఉపాధ్యాయులు అర్సన్ వ్యక్తం చేశారు. ఇంకా ప్రతిభ కథపరచి జాతీయ స్థాయిలో కూడా రాణించి మా పాఠశాలకు మా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనసారా కోరుకున్నట్లు వారు తెలిపారు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## నిర్లక్ష్యపు నీడలో అంగన్వాడీ కేంద్రం


గొల్లపల్లి సెంటర్ 1 మధ్యాహ్నానికి ఖాళీ చేసిన దృశ్యం

గుమ్మఘట్ట నవంబర్ 06 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి గొల్లపల్లి 1 అంగన్వాడి కేంద్రం మధ్యాహ్నం పిల్లలు టీచర్ ఆయా ఎవరు లేకుండా అంగన్వాడీ కేంద్రం తలుపులు మాత్రమే తెరవబడి ఎవరు లేకపోయారు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఒకటి నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీ, బాలింతలు లకుఎంతో గాను సేవలను అందిచాలని ప్రభుత్వం ఏర్పాటు చేసింది అయితే గొల్లపల్లి అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్నం వరకే కేంద్రం లో ఉంటారు అన్న దానికి ఇదే నిదర్శనమని చెప్పవచ్చు వివరాలు ఇలా...అనంతపురం జిల్లా గుమ్మఘట్ట మండలం గొల్లపల్లి గ్రామంలో ఉన్నటువంటి ఒకటవ కేంద్రం గురువారం మధ్యాహ్నం 2:30 గంటలకే అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు లేరు అంగన్వాడీ కార్యకర్త లేరు ఆయా లేరు కేంద్రం లో ఎవరులేక విలవిలబోతుంది గత నెల లోనే అదే కేంద్రం లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తకు మెమో కూడా జారీ చేసారు అయినా కూడా ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏమి పట్టునట్టుగా ఉన్నారు ఈ విషయం పై సూపర్ వైజర్ జ్యోతి లక్ష్మి ను ఫోన్ లో సంప్రదించగా ఈ విధంగా నిర్లక్ష్యంగా ఉంటున్న వారిపై చర్యలు తీసుకుంటామని గత నెలలోనే మెమో జారీ చేసాము అయినా కూడా మారకపోతే ఎలా అంటూ సమాధానం ఇచ్చారు ఈ విషయం పై కూడా మెమో జారీ చేస్తామని తెలిపారు.

## రైల్వే పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి


రికార్డులను డిఎస్పి పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త

గుత్తి రైల్వేస్టేషన్‌లోని జిఆర్పి పోలీస్‌స్టేషన్‌ను గురువారం డిఎస్పి శ్రీనివాస చారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం రైల్వే స్టేషన్ మేనేజర్ సురేష్, ఆర్‌పిఎఫ్ జిఆర్పి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహిం చారు. రైళ్లలో దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిఎఫ్, జిఆర్పి పోలీసులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడి ఆచూకీ కనిపెట్టిన పోలీసులు

గుత్తి, నవంబర్ 6 ప్రభాతవార్త


తప్పిపోయిన విద్యార్థిని అప్పగించిన దృశ్యం

గుత్తి పట్టణంలోని కటికవీధికి చెందిన కుమార్ కుమారుడు వర్షిత్ అదృశ్యంపై గురువారం ఆ బాలుడు తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు బాలుడు అదృశ్యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పట్టణ శివారులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో వర్షిత్ 8వ తరగతి చదువుతూ అక్కడే హాస్టల్లో ఉంటున్నాడు. గత రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చిన ఆ బాలుడు హాస్టల్లో ఉండడం ఇష్టం లేక ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు గంట వ్యవధిలోనే బాలుడు ఆచూకీ కనుగొని బాలున్ని అదుపులోకి తీసుకొని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. గంట వ్యవధిలోనే బాలుని అప్పగించడం పట్ల వారి తల్లిదండ్రులు సిఐ రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనారోగ్యంతో వైసిపీ నాయకుడు మృతి

నివాళులర్పించిన వైసిపీ నేత ఉమామహేశ్వర్ నాయుడు


దాసన్న భౌతికయానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కుందుర్పి, నవంబర్ 6, ప్రభాతవార్త

కుందుర్పి మండలం మహంతపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు,వార్డ్ మెంబర్ బోయ దాసన్న బుధవారం సాయంత్రం అనారోగ్య కారణాలతో మృతి చెందాడు .విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు . అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయ అందజేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమలా నాగరాజు, సర్పంచ్ జగన్, ఎంపీటీసీ ఈరన్న, ఆపిలేపల్లి సర్పంచ్ అతావుల్లా, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి తలారి సత్తి,జెసిఎస్ కన్వీనర్ రాము, సింగిల్ విండో డైరెక్టర్ రాయుడు,పంచాయతీ కన్వీనర్ వీరన్న, మాజీ కన్వీనర్ ఓబులప్ప, పబ్లిసిటీ వింగ్ ఓబులేషు, మాజీ ఎంపీటీసీ లింగన్న, మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి, బాబు, అశోక్, మల్లికార్జున, నరసప్ప, దొడ్డయ్య, ఈశ్వర్, సోమశేఖర్, ఓబులేష్, మూర్తి, ఓబులప్ప, తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడింది ఎవరు.. తేల్చేదెవరు..?


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎంపీడీవో సచివాలయ సిబ్బంది

రొళ్ల నవంబర్6 ప్రభాత వార్త

దాడికి పాల్పడింది ఎవరు..? తేల్చేది ఎవరు..? అన్న చదనంగా స్థానిక ఎంపీడీవో మాజీ ఎంపీపీ భర్త పంచాయితీ మారింది. వివరాలు ఇలా మండలంలో బిల్లుల విషయమై ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి పై మాజీ ఎంపీపీ కవిత భర్త విజయ రంగే గౌడ్ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ పంచాయతీ పోలీస్ స్టేషన్కు కు చేరింది గురువారం మధ్యాహ్నం మాజీ ఎంపీపీ కవితా భర్త విజయ రంగేగౌడ్ ఎంపీడీవో కార్యాలయంలోకి వెళ్లి ఎంపీడీవో నాగేశ్వర్ శాస్త్రి ని పెండింగ్ బిల్లులు వెంటనే పూర్తి చేయాలని విజయ రంగేగౌడ్ ఎంపీడీవోను కోరారు. ప్రస్తుతం మండల సర్వసభ్య సమావేశం తీర్మానం అయిన తర్వాతనే బిల్లు చేయడం జరుగుతుందని ఎంపీడీవో సమాధానం ఇచ్చారు దీంతో ఆగ్రహానికి గురైన మాజీ ఎంపీపీ కవిత భర్త విజయ రంగే గౌడ్ ఎంపీడీవో పై దుర్భాషలాలతో దాడికి ప్రయత్నించాడని ఎంపీడీవో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యాలయం నుండి బయటకు వచ్చి కారు ఎక్కువ పోతుండగా చెప్పు విసిరాడని దీంతో తన డ్రైవర్ ఎంపీపీ నిర్వహించారని ఎంపీడీవో స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. దీనిపై మాజీ ఎంపీపీ భర్తను వివరణ కోరగా విజయ రంగే గౌడ్ మాట్లాడుతూ..మండల పరిషత్ నిధుల నుంచి పనులను చేసామని దానికి సంబందించిన బిల్లులు పెట్టిచుకోవడం కోసం ఎంపీడీవో ఛాంబర్ కు వెళ్లి బిల్లుకు సందించిన డాక్యుమెంట్లను అందించి బిల్లును పెట్టాలని కోరడం జరిగిందన్నారు. దీంతో ఎంపీడీవో సమాధానం చెప్పకుండా బయటకు వెళ్లిపోయారన్నారు. అనంతరం బయట కారు దగ్గిరకి చేరుకాని బిల్లు గురించి అడగగా నేను బిల్లు,పెట్టను అని ఎంపీడీవో బదులు ఇచ్చారన్నారు. చేసినా పనికి ఎందుకు బిల్లు పెట్టరు అని ప్రశ్నించినందుకు యూజలెస్ ఫెలో అంటూ కారు ఎక్కబోయారు అన్నారు. నేను గట్టిగ ఏమన్నారు అని..? ప్రశ్నించడంతో కంప్లైంట్ చేసుకు పో అని బదులిచ్చినట్లు చెప్పారు. తిరిగి ఎంపీడీవోను బిల్లుపై ప్రశ్నించగా చేతికి చెప్పు తీసుకొని తనపై దాడికి యత్నించినట్లు రంగే గౌడ్ వివరించారు. దీనిపై పోలీసుల దర్యాప్తుల్లో నిజా నిజాలు తేనాల్సి ఉంది.

## నేడు మడకశిరలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

అమరాపురం నవంబర్ 6 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మడకశిరలో నిర్వహిస్తున్నట్లు అమరాపురం మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యంగా తమ సమస్యలతో కూడిన అర్జీ తో పాటు ఆధార్, ఫోన్ నెంబర్లను నమోదు చేయాలని ఆయన కోరారు. అమరాపురం మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మాజీ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను కలిసిన వై.ప్రణయ్‌రెడ్డి

-వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త


మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డితో వై.ప్రణయ్‌రెడ్డి, సాకే పురుషోత్తం

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిను వైఎస్సార్ విద్యార్థి విభాగం రాయలసీమ జోన్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్‌రెడ్డి, ఉరవకొండ నియోజకవర్గ అధ్యక్షుడు సాకే పురుషోత్తం కలిసారు. తాడేపల్లి లోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్సార్ విద్యార్థి విభాగ ం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగగా వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థి విభాగం నాయకులకు వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. విద్యార్థి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటీ కరిస్తుండటానికి వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమాన్ని విద్యార్థుల్లోకి తీసుకెళ్లి ప్రైవేటీకరణ ద్వారా జరిగే నష్టాన్ని వారికి వివరించి చైతన్య వంతులను చేయాలని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వై.ఎస్.జగన్ సూచించారు.

## మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్‌కు ఘనంగా అంతిమ వీడ్కోలు

-నివాళులర్పించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మాజీ ఎంపీటీసీ సి.రాజ్‌కుమార్ భౌతికకాయంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ తదితరులు

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త

అనారోగ్యంతో మరణించిన ఇంద్రావతి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సి.రాజ్‌కుమార్‌కు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, సన్నిహితులు గురువారం ఘనంగా అంతిమ వీడ్కోలు పలికారు. ఉదయం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీపీ ఎం.నరసింహులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, తదితరులు సి.రాజ్‌కుమార్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.రాజ్‌కుమార్ మంచి వ్యక్తిత్వం కల్గిన వ్యక్తని ఆయన భౌతికంగా దూరం కావడం కలిచివేస్తోందని ఆయన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, నాయకులు కొడికి గోవిందు, ఎం.బసవరాజు, వద్దే ఆంజినేయులు, అంగడాల అంజి, నిమ్మల రమణ, రాకెట్ల నాగరాజు, ఆమిద్యాల రాజేష్, చిన్న భీమా, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా స్వాగత, వీడ్కోలు కార్యక్రమం

- ఆటపాటలతో కళాశాల బీఏ, బీఎస్సీ విద్యార్థుల సందడి


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన స్వాగత, వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో ప్రిన్సిపాల్, సిబ్బంది

ఉరవకొండ, నవంబర్ 6 ప్రభాతవార్త


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల బీఏ, బీఎస్సీ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థుల స్వాగత, వీడ్కోలు కార్యక్రమం సందడిగా జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డా॥డి. ఆదినారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులు ఇక్కడ అందుబాటులోవున్న సదుపాయాలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని అధ్యాపకులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని అర్థం చేసుకొని క్రమశిక్షణతో నడుచుకోవాలని సూచించారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులై అవకాశాలను అందిపుచ్చుకొని రాణించాలన్నారు. ఉదయం మొదలు సాయంత్రం వరకు విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిరాజ్ అలీఖాన్, డా॥అయ్యన్న, డా॥రాజేష్, నారాయణస్వామి, డా॥కృష్ణవేణి, పరమేష్, రమేష్‌బాబు, సుజాత, ఆంజనేయులు, సుధాకర్, వెంకటేశులు, రమేష్, నాగేంద్ర, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేత


మార్కెట్‌యార్డ్ చైర్మన్‌ను కలిసిన ఉపాధి హామీ సిబ్బంది

కొత్తచెరువు నవంబర్ 06 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా ఎంజిఎన్ఆర్ఇజిఎస్, డిడబ్ల్యూఎంఏ జెఏసి నాయకులు ఉపాధి హామీ సిబ్బంది, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్‌ను కలిసారు ఈ సంధర్భంగా సాంకేతిక సహాయకుల (టి ఎ)కు రెండు నుంచి నాలుగు నెలలుగా పెండింగ్ ఉన్నటువంటి జీతభత్యంలు గురించి, అదేవిధంగా వారి వెల్ఫేర్ సమస్యలైన 23 పి ఆర్ సి, గ్రేడ్ ఫిక్సేషన్, జీతభత్యములలో వ్యత్యాసాలు, గ్రాట్యుటి అమలు, ఔట్సోర్సింగ్ వారికి ఎఫ్టీఈ లుగా మార్చడం, ప్రమోషన్లు, హెల్త్ కార్డులు మొదలగు వాటిపై రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగినది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పంపి తగు న్యాయం చేస్తామని పూల శివప్రసాద్, తెలపడం జరిగినది, ఈ కార్యక్రమం నందు, , డ్వామా జేఏసీ ప్రెసిడెంట్ మనోహర్, టెక్నికల్ అసిస్టెంట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పసుపులేటి శ్రీనివాసులు, యూనియన్ నాయకులు నంజప్ప , వీరాంజనేయులు పాల్గొనడం జరిగినది.

# సమగ్ర విద్యను బలోపేతం చేయండి

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదేశాలు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి(కలెక్టరేట్), నవంబరు 6, ప్రభాతవార్త**

జిల్లాలో సమగ్ర విద్యా అమలును బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని మంగళకర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గురువారం సమగ్ర శిక్ష శాఖ ఆధ్వర్యంలో మండల విద్యా అధికారులు, లైన్ విభాగాల అధికారులకు ఐఈ కార్యకలాపాలపై ఒకరోజు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ పాల్గొని, జిల్లాలో సమగ్ర విద్య బలోపేతానికి అవసరమైన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు రాజకీయాలకు దూరంగా ఉండాలని, పాఠశాలలకు సకాలంలో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. పిల్లల హాజరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, లీవ్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. డ్యూటీ సమయంలో ఇతర కార్యక్రమాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో పాఠశాలలకు వెళ్లి పాఠ్య బోధన చేయాలని, విద్యార్థులను పాఠశాల సమయాల్లో బయటకు పంపకూడదని సూచించారు. విద్యార్థులు శుభ్రమైన దుస్తులు ధరించి, క్రమశిక్షణతో ఉండేలా చూడాలని, చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో నీతి నియమాలు, క్రమశిక్షణ, కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలస్యంగా వచ్చిన అధికారులకు క్రమశిక్షణను అలవర్చుకోవాలని హెచ్చరించారు. తరువాత పుట్టపర్తిలోని మంగళకర కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ చేతుల మీదుగా రూ. 1.50 లక్షల విలువ గల మూడు (ఒక్కొక్కటి రూ 50వేలు) ఎలక్ట్రిక్ మోటార్ వీల్‌చైర్లు ముగ్గురు వికలాంగ విద్యార్థులకు పంపిణీ చేశారు. హిందూపురానికి చెందిన కే. అశ్విన్ (డిగ్రీ II సంవత్సరం), జి. బిందు శ్రీ (ఐదో తరగతి, కొండతిమ్మయ్యగారిపల్లి ఎంపీపీ పాఠశాల), షేక్ అబ్దుల్ (ఇంటర్మీడియట్, శెట్టిపల్లి)లకు వీల్‌చైర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా అధికారి దేవరాజు, జిల్లా విద్యాధికారి కిష్టప్ప, ఎంఈఓలు, లైన్ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగునికి వీల్ చైర్ అందిస్తున్న దృశ్యం

# తప్పులు లేని ఓటర్ జాబితాను తయారు చేయండి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, జెసి మోర్య భరద్వాజ్

**పుట్టపర్తి, నవంబర్ 06 , ప్రభాతవార్త**

జిల్లాలో తప్పులు లేని ఓటర్ల జాబితా కొరకు ప్రత్యేక పునః పరిశీలనకు పటిష్ఠంగా ముందస్తు కార్యక్రమాలు చేపట్టి సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక పునః పరిశీలన (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్) ప్రక్రియ ముందస్తు సంసిద్ధతలో భాగంగా గురువారం అమరావతి నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ జిల్లా కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్ లోని వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్, జిల్లా సంయుక్త కలెక్టర్ మోర్య భరద్వాజ్ పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో 2002లో ఓటర్ల జాబితా ప్రత్యేక పునః పరిశీలన జరిగిందని, సుమారు 23సంవత్సరముల తరువాత ఎన్నికల సంఘం వారు తిరిగి ఇప్పుడు నిర్వహించ తలపెట్టినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి తెలిపారన్నారు. దానికి సంబంధించి జిల్లాలో ముందస్తు కార్యక్రమాలు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి కొత్త ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈ ప్రత్యేక పునః పరిశీలన కార్యక్రమం చాలా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదించి.. తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితాలను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి సమర్పించేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల సిబ్బంది ఖాళీగా ఉన్న చోట కొత్త వారిని నియమించి ఖాళీగా ఉన్న స్థానాలు భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాల్సినదిగా చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వారధి కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన



ప్రొజెక్టర్ ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**ధర్మవరం రూరల్ నవంబర్ 6 ప్రభాతవార్త**

ధర్మవరం మండల పరిధిలోని నేలకోట గ్రామం నందు గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు వారధి అను కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ద్వారా గ్రామ ప్రజలకు వివరించడం జరిగిందని ఎస్ ఐ శ్రీనివాసులు తెలియజేశారు ఈ సందర్భంగా తన సిబ్బందితో కలిసి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఫ్యాక్షన్, సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలు, రోడ్డు యాక్సిడెంట్లు, వలన కలుగు నష్టాలు గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వాటికి సంబంధించిన వీడియోలు ద్వారా ఎస్ ఐ శ్రీనివాసులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## అగళి నూతన ఎస్ఐగా సుమన్



ఎస్ఐ వై.సుమన్

**అగళి, నవంబర్ 6 ప్రభాతవార్త**

అగళి పోలీస్‌స్టేషన్‌కు నూతన ఎస్ఐగా వై.సుమన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. వీరు మడకశిర పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తూ బదిలీపై అగళి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కాపాడుతానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తప్పవన్నారు. అగళి మండల పరిస్థితులను గురించి విలేకరులను అడిగి తెలుసుకున్నారు. అగళిలో ఉన్న పురాతన శంకరేశ్వర స్వామి ఆలయంలో తరచూ గుప్త నిధుల తవ్వకం దారులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారని ఈ శంకరేశ్వర స్వామి మహిమగలది కావున గుప్తనిధుల తవ్వకంలో పాల్పడిన వారు ఇప్పటికే మృత్యుఒడిలోకి జారుకున్నారని విలేకరులు తెలిపారు. నెల రోజుల క్రితం చాలా పురాతనమైన చోళుల కాలం నాటి పెద్ద గణపతి విగ్రహాన్ని దొంగలు ఎత్తుకెళ్లారని, ఈ విషయంపై దృష్టి సారించాలని, ఎస్ఐకి విలేకర్లు వివరించారు. అగళి మండలం ప్రశాంతతకు మారుపేరని, రోడ్డు నియమాలపైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విలేకర్లు ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు పోలీసు సేవలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయని, నాతోపాటు సిబ్బంది అందుబాటులో ఉండి మండల ప్రజలకు సేవలు అందిస్తామని తెలిపారు.

## హార్టికల్చర్ రాయితీలను సద్వినియోగం చేసుకోండి

**బ్రహ్మసముద్రం నవంబర్ 6 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి, మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఉద్యాన శాఖలిరిజు క్రింద ప్లాస్టిక్ క్రేట్స్ బాక్సు 50 రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. 15 కేజీల బాక్స్ 195 /రూపాయలు,25 కేజీల బాక్స్ 260/ రూపాయలు తో చెల్లించినట్లయితే అందులో 50 రాయితీ కల్పిస్తున్నారు.కూరగాయలకు హెక్టార్ కి 100 బాక్సులు మరియు పండ్ల తోటలు అయితే 250 బాక్సులు,ఉద్యాన పంటలు వేసి ఈ పంట నమోదు చేయించుకున్న వారు వీటికి అర్హులని తెలపడం జరిగింది. మరియు టమోటా/ బీర/ కాకర స్టేకింగ్/ట్రేల్లిస్ కాకుండా కొత్త తోటలు కింద అరటి, బొప్పాయి, మామిడి, దానిమ్మ, నేరేడు, తైవన్ స్ప్రేయర్స్ మరియు ఇతర పథకాలు ఎస్సీ/ ఎస్టీ ( మాత్రమే) రైతులు ముందుకు వచ్చి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు మామిడి రైతులకు ఫ్రూట్ కవర్స్ 50 పర్సెంట్ సబ్సిడీ అందుబాటులో ఉన్నాయని తెలపడం జరిగింది. ఇంకా ఇ పంట నమోదు చేయించాకొని ఉద్యాన రైతులు వెంటనే చేయించుకోవాల్సిందిగా కోరారు.

## వివాదాస్పదంగా మారిన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**చిలమత్తూరు, నవంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని సుబ్బారావుపేట సమీపంలో టిడిపి మాజీ కన్వీనర్ రంగారెడ్డి భూమిలో ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ ఏఇ, లైన్‌మెన్, గుత్తేదారుడు ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు వివాదాస్పదంగా మారింది. ఈ విషయమై ఏఇ దృష్టికి రంగారెడ్డి విద్యుత్ స్తంభాలు ఏర్పాటుపై ఫోన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఏఇ లైన్‌మెన్‌కు ఫోన్ చేయడం, కాన్ఫరెన్స్‌లో లైన్‌మెన్‌పై రంగారెడ్డి బూతులు దూషించడం జరిగింది. దీంతో ఆడియో బహిర్గతం కావడంతో ప్రస్తుతం విద్యుత్ స్తంభాల ఏర్పాటు వ్యవహారం వైరల్‌గా మారింది. ఏది ఏమైనా లైన్‌మెన్‌ను దూషించడం తప్పు అయితే సంబంధిత భూ యజమానికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడం కూడా తప్పే కదా అని పలువురు చర్చించుకుంటున్నారు.

## డిశెంబరులో పెద్దపల్లి నుంచి తిరుపతికి రైలు



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్ వి.వెంకటేష్

**పావగడ, నవంబర్ 6 ప్రభాతవార్త**

డిసెంబర్ నెలలో పావగడ తాలూకాలోని పెద్దపల్లి నుంచి తిరుపతికి రైలును ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షుడు, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ హెచ్‌వి వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం పావగడ పట్టణంలో గృహ భాగ్య యోజనలో రూ.కోటి 35 లక్షల వ్యయంతో 17మంది పౌర కార్మికులకు నిర్మించిన ఇళ్లను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని కావలిగెరెలో 95 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పౌర కార్మికుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పట్టణాలు సుందరంగా ఉండాలంటే పౌరకార్మికుల పాత్ర చాలా ముఖ్యమన్నారు. పౌర కార్మికులు తమ పిల్లలను విద్యావంతులను చేయాలని సూచించారు. పట్టణ ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా ఉండాలని సూచించారు. త్వరలోనే మిగిలిన పౌర కార్మికులకు కూడా ఇండ్లను నిర్మించి ఇస్తామన్నారు. పట్టణంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో 23 వార్డులలోను విజయం కాంగ్రెస్ పార్టీ దేనని ధీమా వ్యక్తపరిచారు. అంతేగాక 2008లో కూడా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీ దేనన్న ధీమా వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షుడు సుధేష్ బాబు, ఉపాధ్యక్షురాలు మాలిన్ తాజ్, చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్, హెల్త్ ఇన్స్పెక్టర్ షంషుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 6, ప్రభాతవార్త**



ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న టిడిపి నాయకులు

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 11,12,13,14 వార్డుల్లో ఎనుముల పల్లి, శిల్పారామం కాలనీ,గణేష్ సర్కిల్ తదితర ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని టిడిపి నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కోరుతూ గురువారం ఆమెకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వార్డులలో విద్యుత్ స్తంభాలు సరిగా లేనందువల్ల ప్రజల అసౌకర్యానికి గురవుతున్నారని వాటిని ఏర్పాటు చేసి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు, సప్లై ఛానల్, కలవట్లను ఏర్పాటు చేయాలని, వాటర్ పైప్లైన్ ఏర్పాటుచేసి శిల్పారామం కాలనీవాసులకు తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రజలు ఎవరు అసౌకర్యానికి గురి కాకూడదని వీటిని వెంటనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిమిరాల సుధాకర్, దయ్యాల ఉమాపతి యాదవ్, పోతన్న, గోపి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీనీ సత్కరించిన తెదేపా నాయకులు

**పుట్టపర్తి, నవంబర్ 06, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ను పుట్టపర్తి కి చెందిన తెదేపా నాయకులు మహమ్మద్ రఫీ, యు. తిరుపాల్ లు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ చాంబర్ నందు జిల్లా ఎస్పీని కలుసుకొని శాలువలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాకు వచ్చినప్పటి నుంచి శాంతిభద్రతలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పుట్టపర్తి ప్రాశ్య స్తాన్ని కాపాడేలా అహర్నిశలు ఎస్పీ కృషి చేస్తున్నారని కొనియాడారు. సందర్భంగా ఆయనను ప్రత్యేకంగా కలుసుకొని సత్కరించుకోవడం జరిగిందన్నారు. ఇదేవిధంగా ఎటువంటి ఆటంకం లేకుండా భగవాన్ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేసినట్లు వారు తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతను పరిరక్షిస్తూ, జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ గట్టి చర్యలు తీసుకుంటున్నారని వారు కొనియాడారు.

# పుట్టపర్తిలో ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న బ్రహ్మకుమారీలు

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 06, ప్రభాత వార్త**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని జానకి రామయ్య కళ్యాణ మండపంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరయ్య విశ్వవిద్యాలయము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ద్వాదశ జ్యోతిర్లింగములను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గురువారం దర్శించుకున్నారు. అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే కి బ్రహ్మకుమారీలు ఘన స్వాగతం పలికారు. జ్యోతిర్లింగములను దర్శించుకున్న తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోని ఆర్థిక అభివృద్ధిలో పయనించాలని ప్రజలు సుభిక్షంగా ఎంతో ప్రశాంతంగా సుఖశాంతులతో జీవితం గడిపే విధంగా ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వెంట స్థానిక టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ ప్రజా పిత బ్రహ్మకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆచార్య ఎన్ జి రంగా జయంతి

**కళ్యాణదుర్గం, అక్టోబర్ 6 ప్రభాతవార్త**



ఆచార్య ఎన్.జి.రంగా

ప్రపంచ రైతు నేత,భారత రైతాంగ పితామహుడు, భారత స్వాతంత్ర సమర యోధుడు. భారత రాజ్యాంగ పరిషత్తు సభ్యులు. పద్మ విభూషణ్. ఆచార్య ఎన్జీరంగా జయంతి ఉత్సవాన్ని శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణములోని విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆచార్య ఎన్ జి రంగా జీవిత విశేషాలను వీరయ్య చౌదరి వివరిస్తూ గుంటూరు, విజయ వాడ, ఒంగోలు, పొన్నూరు పట్టణంతో పాటు అనేక ప్రాంతాల్లో ఆచార్య ఎన్.జి.రంగా జయంతి వేడుకలను జరుపుకుంటారని తెలిపారు. భారత పార్లమెంట్ లో 63సంవత్సరాలు, పార్లమెంటేరియన్ గాసుదీర్ఘంగా ఉండి గిన్నిస్ బుక్ రికార్డ్ సృష్టించినారన్నారు. రంగాజీ పార్లమెంట్ లో రైతు ప్రయోజనాల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. ఒక సందర్భంలో నెహ్రూ సహకార వ్యవసాయం అమలు చేద్దామని ప్రతిపాదిస్తే, వ్యతిరేకించి, రైతులకు అండగా నిలవాలని స్వతంత్ర పార్టీ స్థాపించి, అనేక రాష్ట్రాల్లో గెలిచి ప్రభుత్వాలను స్థాపించి రైతు సోదరులకు అండగా నిలిచారన్నారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఉండి,పంచాయతీలకు నేరుగా నిధులు అందించే విధానాన్ని అమలు చేశారన్నారు. భారతీ దేవిని వివాహమాడిన సంతానం పట్ల మొగ్గు చూపకుండా భారత ప్రజలనే సంతానంగా భావించి సేవ చేసిన ప్రపంచంలోనే ఏకైక రాజకీయ నాయకుడు ఆచార్య ఎన్జీరంగా పేరు గడించాలని అన్నారు. ఆయన స్వాతంత్రోద్యమ ఉద్యమకారుడు గానే కాకుండా రైతు ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ నేతగా దేశానికి అందించిన సేవలు ఇప్పటికీ ఎప్పటికీ చిరస్ మరిణీయమని అందుకే ఆయన స్మారక చినంగా వ్యవసాయ విశ్వవిద్యాల యానికి ఆచార్య ఎన్జీరంగా అన్న పేరు పెట్టి గౌరవించారని తెలిపారు.

## విజయవాడ కనకదుర్గమ్మ దర్శనంలో నిమ్మల శ్రీధర్



దర్శన అనంతరం ఆలయం ముందు నిమ్మల శ్రీధర్

**గోరంట్ల, నవంబర్ 6 ప్రభాతవార్త**

కోరిన కోరికలు తీర్చే కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్లకు చెందిన నిమ్మల శ్రీధర్. విజయవాడ పట్టణంలోని పవిత్రమైన కనకదుర్గమ్మ ఆలయ దర్శనం మంత్రి సవితమ్మ వ్యక్తిగత సహాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిమ్మల శ్రీధర్‌తో పాటు కురుబ మహేంద్ర, భరత్, సాయి తదితరులు గురువారం కనకదుర్గమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## యువతి వివాహానికి బంగారు బొట్టున అందించిన సామకోటి



ఆర్థిక సహాయం అందిస్తున్న కామకోటి ఆదినారాయణ

**పుట్టపర్తి, నవంబర్ 06, ప్రభాతవార్త**

బుక్కపట్నం మండలం చెంద్రాయినిపల్లికి చెందిన బీసీ నాయకుడు చెడిపోతూ ప్రసాద్ కుమార్తె వివాహం కొరకు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పులివెందుల నియోజకవర్గ అబ్జర్వర్ సామ కోటి ఆదినారాయణ బంగారు లక్ష్మీ బొట్టును అందించారు. ఈ నెల 16వ తేదీన హారిక, హరికృష్ణల పెళ్లి నిశ్చయించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సాయి సదన్ లో సామకోటి ఆదినారాయణ బంగారు లక్ష్మీ బొట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెన్నకేశవులు, పుట్టపర్తి మున్సిపాలిటీ టౌన్ కార్యదర్శి అమ్మినేని కేశవ నాయుడు, బీసీ నాయకుడు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరో ఇద్దరికి కంటిచూపు

**ధర్మవరంటౌన్, నవంబరు 6 ప్రభాతవార్త**

పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన తమ్మిశెట్టి నాగయ్య (80) గురువారం అనారోగ్యం తోమృతిచెందారు. దీంతో యూవర్స్ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, రెడ్ క్రాస్ సొసైటి డీవై కుళ్లాయప్ప కంటి రెట్రావైల్ సెంటర్ సహకారంతో టెక్నీషియన్ రాఘవేంద్ర, డాక్టర్ సుబ్బారావు కంటి కార్నియా సేకరించడం జరిగిందన్నారు. కుటుంబసభ్యులకు మృతుని భార్య లక్ష్మీదేవి, కుమారులు కాశీవిశ్వనాథ్, నాగేశ్,లకు యువర్స్ పౌండేషన్ సభ్యులు వైకెశ్రీనివాసులు, డాక్టర్ సుబ్బారావు, కేతాలోకేశ్ లు కృతజ్ఞతలు తెలిపారు. చ

## 11న అమరాపురం మండల సర్వసభ్య సమావేశం

**అమరాపురం నవంబర్ 6 ప్రభాతవార్త**

అమరాపురం మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 11వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనం నందు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. అమరాపురం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం నందు మండలంలోని మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి తప్పక హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. ముఖ్యంగా ఆయా శాఖల ప్రగతి నివేదికల జిరాక్స్ నకలు కాపీలను రెండు రోజులు ముందునే ఎంపీడీవో కార్యాలయమునకు సమర్పించవలసినదిగా సమర్పించవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య పాల్గొన్నారు

# కూటమి కుట్ర చేస్తోంది... సంతకాలు పెట్టండి

### వైద్య కళాశాలను ప్రైవేటు పరం నిరసిస్తూ... రుద్రంపేట పంచాయతీ లో సంతకాల సేకరణ.



రుద్రంపేటలో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, నవంబర్ 06 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ లను ప్రభుత్వం మంజూరు చేసిందని వేగ వంతంగా నిర్మాణాలు సైతం దాదాపు పూర్తి చేసిందని అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కాలేజీ లను ప్రైవేటు పరం చేసేందుకు కుట్రలు చేస్తోందని అందుకు నిరసనగా ప్రజల నుంచి కోటి సంతకాలకు నాంది పలికామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ మహబూబ్ బీ, పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ లో వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేసే కుట్రను మానుకోకపోతే ప్రజల సహకారంతో ప్రభుత్వంపై తిరుగుబాటు తెస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ షా వలి, , వెంకట్రాముడు, కాజా, నాగరాజు, షాషావలి, అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి,నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

## వై యస్ జగన్ ను కలిసిన కసనూరు రఘునాథరెడ్డి

**అనంతపురం రూరల్, నవంబర్ 06 ప్రభాతవార్త**



వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రిని కలిసిన రఘునాథ్ రెడ్డి

వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నీ అనంతపురం వైసిపి సీనియర్ నేత కసనూరు రఘునాథరెడ్డి కలిసారు. ఈ మేరకు గురువారం వైసిపి కేంద్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి క్షేమ సమాచారం అడిగి తెలుసు కున్నారు. తాను వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్నానని, తనకు రాష్ట్ర స్థాయిలో సముచిత స్థానం కల్పించాలని కోరారు. అదే విధంగా పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తల గురించి వై యస్ జగన్ తో చర్చించారు. ఇందుకు వై యస్ జగన్ సముచితం వ్యక్తం చేస్తూ పార్టీ కోసం పనిచేసేవారికి, సీనియర్లను పార్టీ మరచిపోదని, అందరికీ సరైన సమయంలో మంచి అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా అనంతపురం జిల్లాలో అనంత వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించుకుంటామని కసనూరు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కసనూరు రఘునాథరెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ, 2029 లో జరగబోయే ఎన్నికలలో వైసిపి పార్టీని గెలిపించుకొని వై యస్ జగన్ ను మరి ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు.

## రవితేజ మండల సమాఖ్యలో మన లెక్కలు మన డబ్బులు పైన శిక్షణ కార్యక్రమం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శిక్షకులు

**బెలుగుప్ప, నవంబర్ 6 ప్రభాతవార్త**

రవితేజ మండల సమైక్య వెలుగు ఆఫీసులో మన డబ్బులు మన లెక్కలుపైన ఈనారీలకు శిక్షణ సమావేశం నిర్వహించారు. 10 మహిళా సంఘాలకు ఒకరు చొప్పున ఈనారీలను గుర్తించడం జరిగింది. ఈ నారి లూ వారు పది సంఘాలలోని మహిళా సంఘ సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు అనే యాప్ పైన సభ్యులకు అవగాహన కల్పించాలని వారికి కేటాయించిన సంఘాలకు పుస్తక నిర్వహణ ప్రతినెల చేసి సంఘ సభ్యులకు సంఘ సభ్యుల పొదుపు అప్పులు సంబంధించిన లెక్కలు కచ్చితంగా వ్రాయాలని సంఘ సభ్యులకు మన లెక్కలు మన డబ్బులుపైన మంచి అవగాహన కల్పించి చదువు రాని వారికి కూడా వారి ఆండ్రాయిడ్ ఫోన్ల ద్వారా వారి యొక్క పొదుపు అప్పులు, చెల్లించిన కంతులు సంఘ సభ్యురాలి అప్పు నిలువను అన్నింటి దానిపైన అవగాహన కల్పించాలని ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్లికార్జున గారు ఎంపీపీ పెద్దన్న పాల్గొని ఈనారిలు మండలంలో బాగా పనిచేసి సంఘ సభ్యులకు మన డబ్బులు మన లెక్కలు పైన మంచి అవగాహన కల్పించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ ఈనారి శిక్షణా కార్యక్రమంలో ఏపిఎం సురేఖ మండల సమాఖ్య లీడర్లు భాగ్యమ్మ గీతమ్మ అకౌంటెంట్ నాగమణి సీసీ లూ శివ ప్రసాదు మంజునాథ రాంప్రభూ నారాయణప్ప అకౌంటెంట్ నాగమణి ఈ నారీలు ఆనిమేటర్లు పాల్గొన్నారు.

## సేవా గుణం, క్రమశిక్షణ పెంపొందించాలి



విద్యార్థులను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్, జెసి

**పుట్టపర్తి(కల్చరల్) నవంబరు 6, ప్రభాతవార్త**



విద్యార్థులలో దేశభక్తి, సామాజిక సేవా గుణం, క్రమశిక్షణ విలువలను పెంపొందాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ విద్యార్థులకు ఉద్బోధించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా గురువారం ఏపీ మోడల్ స్కూల్ జగరాజుపల్లి స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జేసి మోర్య భరద్వాజ్ లను కలవడం జరిగింది. ఇందులో భాగంగా స్టిక్కర్స్ ని కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్లకు అందించడంతో విద్యార్థి, విద్యార్థిలను వారు అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో కూడా స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లను నడపాలని జిల్లా ముఖ్య నిర్వహణ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప కు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా స్కౌట్స్ సమన్వయ అధికారి సి.నాగరాజు, జగరాజుపల్లి పాఠశాల ఉపాధ్యాయిని గైడ్ కెప్టెన్ సివి శారద, స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

